17వ వసంతం

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,10 ఏప్రిల్ 2024



## ముత్యాలమ్మ గుడిలో ఉగాది శోభ..

**-అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు ... భారీగా తరలివచ్చిన భక్తులు**







**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** క్రోధినామ సంవత్సరం ఉగాది పర్వదినాన మండలంలోని కట్ట ముత్యాలమ్మ గుడివద్ద పండగ వాతావరణం నెలకొంది,భక్తులు అశేషంగా తమ మొక్కులు తీర్చుకొనుటకై ఉదయాన్నే బారులు తీరారు. ఉగాది తెలుగు సంవత్సరం ప్రారంభంలో మొదటి రోజున మనం ఉగాది జరపుకుంటారు. రాబోయే కొత్త సంవత్సరంలో ప్రజలు తప్పనిసరిగా అన్నీ రుచులను అనుభవించాలని,జీవితంలోని మంచితనాన్ని,సహాయ గుణాన్ని, పొందాలని ఉగాది పండుగ సూచిస్తుంది. పండుగకు వారం రోజుల ముందు నుంచే ఉగాది వేడుకలకు సన్నాహాలు ప్రారంభమవుతాయి. ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసి నూతనంగా అలంకరించుకుంటారు.కొత్తబట్టలు ప్రాధాన్యత ఇస్తారు. గృహ ద్వారబంధాలను మామిడి ఆకుల తోరణాలతో అలంకరిస్తారు. పండుగ రోజున ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆవు పేడతో కలిపిన నీటిని చల్లుతారు. అనంతరంముగ్గులు వేసి పువ్వులు,పసుపు,కుంకుమలతో ర అలంకరిస్తారు. వేకువజామున స్నానాలుచేసి, నూతన వస్త్రాలు ధరించి (ఇష్టదేవుళ్లకు)లక్ష్మీదేవి, పార్వతి, సరస్వతీదేవిలకు పూజలు చేసి నూతనసంవత్సరానికి స్వాగతం పలుకుతారు.ఉగాది పచ్చడితో పండుగను ప్రారంభించి రకరకాల పిండివంటలు చేసుకుంటారు. బంధువులు,స్నేహితులతో శ్రేయోభిలాషలతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉగాది నుండే కొత్త ఏడాది తెలుగు వారికి ప్రారంభ సూచికం.

# అందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు,
# సుఖసంతోషాలు వెల్లివిరియాలి







**- జిల్లా కలెక్టర్ జె.నివాస్**
**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తలారి ఆనంద్ గీతం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం కాకినాడ సూర్యకళా మందిరంలో జిల్లా సాంస్కృతిక మండలి, సమాచార, పౌర సంబంధాలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జె.నివాస్ ముఖ్య అతిథి గాను, పోలీసు సూపరింటెండెంట్ ఎస్ సతీష్ కుమార్ విశిష్ట అతిథి గాను హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పసుపులేటి వెంకటరమణ బృందం మంగళ నాద స్వరనాదం అనంతరం వేదపండితులు కప్ప గంతుల చంద్రశేఖరశాస్త్రి అవధాని, బులుసు అయ్యప్పశాస్త్రి అవధాని, కందాళం సూర్యనారాయణశాస్త్రి అవధాని, కొండూరి ఆంజనేయశాస్త్రి అవధాని వేద గానం చేసి అతిథులకు, ఆహూతులకు ఆశీర్వచనం పలికారు. తదుపరి వక్కలంక శ్రీ రామకృష్ణమ్మ సిద్ధాంతి సాంప్రదాయ పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించి కొత్త సంవత్సరంలో ఉండబోయే దేశ కాలమాన పరిస్థితులు,నవనాయక,కందాక ఫలాలు, వర్షాలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పరిపాలన తదితర రంగాల్లోప్రగతి,రాశిఫలాలపై వివరించారు. ఈ సందర్భంగాజిల్లాకలెక్టర్‌జె.నివాస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, తొలి పండగ ఉగాది అని.. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరూ హాయిగా ఉండాలని కోరుకుంటున్నట్లుతెలిపారు .ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ కాంక్షించారు. తెలుగు ప్రజల సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబం ఉగాది పండగ అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

**అలరించిన సాంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు..**

ఉగాది వేడుకల్లో గీతం స్కూల్ పాఠశాల విద్యార్థిని ఎం.శ్రీకరణి, సెయింట్ పిఎస్ఎంసి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు ఎం.నీహారిక, ఎం.నిరుపమ చేసినశాస్త్రీయనృత్యప్రదర్శనలుప్రేక్షకులను అలరించాయి. కొరుప్రోలు గౌరినాయుడు ఆధ్వర్యంలో కవులు మార్ని జానకిరామ చౌదరి, అద్దేపల్లి జ్యోతి, కొత్త అప్పారావు, దొండపాటి నాగ జ్యోతి శేఖర్ ,పిఎన్‌విఎస్ ఇందిర,మాకినీడిసూర్యభాస్కర్, ర్యాలి ప్రసాద్ నిర్వహించిన వసంత కవితాగానం ప్రేక్షకులను అలరించింది.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తలారి ఆనంద్,**
**అజయ్ బృందం సంగీత విభావరి..** తలారి ఆనంద్, కాకినాడ జిల్లా సమాచార శాఖ పీఆర్వో అజయ్ బృందం..శ్రీ క్రోధి నామ ఉగాదికి స్వాగతం సుస్వాగతం-నవరాగాల కోయిలపాటకు స్వాగతం ఘన స్వాగతం- యువత మేలుకో రాష్ట్ర ప్రగతికై నీ ఓటు వాడుకో...అంటూ పాడిన గీతం అతిథులను ఆకట్టుకుంది.

**వేద పండితులు, కవులకు సత్కారం..**

శ్రీ క్రోధి నామ ఉగాది వేడుకల్లో భాగంగా జిల్లా సాంస్కృతిక మండలి, దేవాదాయ శాఖల ఆధ్వర్యంలో వేద, పంచాంగ పండితులు, అర్చక స్వాములు, కవులు, కళాకారులకు జిల్లా కలెక్టర్, ఎస్పి చేతులు మీదుగా సత్కరించి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగాలకు వారందిస్తున్న సేవలను ప్రశంసించారు.

కార్యక్రమంలో కాకినాడ మునిసిపల్ కమిషనర్ జె.వెంకటరావు, జిల్లా దేవాదాయ అధికారి పి.నారాయణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సమాచార, పౌర సంబంధాలశాఖ డీడీ డి.నాగార్జున, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సి.బాబూరావు, పౌర సరఫరాల శాఖ డీఎం బాలసరస్వతి, జడ్పీ డిప్యూటీ సీఈఓ జి.రాంగోపాల్, డిప్యూటీ డీఈవో ఆర్జే డేనియల్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న జగన్
- పొత్తు గెలవాలి... పాలన మారాలి
- కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మన భవిష్యత్.. మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. పొత్తు గెలవాలి.. పాలన మారాలి అన్న నినాదంతో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు టిడిపి నియోజక వర్గ కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి వెంట 50వ డివిజన్ లో కూటమి ఉమ్మడి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్ధించారు.ఈ సందర్భంగా నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ..రాష్ట్రంలో వైసిపి పాలనలో రాజకీయ నాయకులు ప్రశ్నించే హక్కు కోల్పోయారన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అక్రమంగా జైల్లో పెట్టారన్నారు. జగన్ అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న డబ్బుతో రానున్న ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తామే ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ చేసిన 12లక్షల కోట్ల అప్పుల్లో రెండు లక్షల కోట్ల మాత్రమే ప్రజలకు పంచారని, మిగిలిన సొమ్మంతా దోచుకున్నారాన్నారు. జగన్ అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో కూటమి ఏర్పడిందన్నారు. పింఛన్ల పంపిణీలో వైసిపి నాటకాలు ఆడుతుందన్నారు. ఏప్రిల్ నెల నుండే అవ్వా తాతలకు 4వేల రూపాయలు పింఛను అందిస్తామని, వారు తీసుకున్న మూడు వేలకు అదనంగా మరో వెయ్యి జూలై నుండి ఇచ్చే పించనులో కలిపి అందిస్తామని చంద్రబాబు ప్రకటించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కూటమిని బలపరచాలని.. అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కన్నబాబు నివాసంలో ఘనంగా ఉగాది వేడుకలు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు స్థానిక వైద్య నగర్ తన నివాసం వద్ద నూతన సంవత్సరం ఉగాది వేడుక ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో పంచాంగ శ్రవణం వినిపించారు. నియోజకవర్గంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కన్నబాబు అచ్చ తెలుగు సాంప్రదాయ పంచ కట్టు దుస్తులు ధరించి వచ్చిన ప్రతి ఒక్కరికి ఉగాది పచ్చడి పంపిణీ చేసి కార్యకర్తలు అందరూ గెలుపే లక్ష్యంగా వచ్చే ఎన్నిక ల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుల వలె పనిచేసే వైసీపీ జెండా ఎగరేయాలని సూచించారు. ఈ ఉగాది వేడుకలకు నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెదపూడి గ్రామంలో టిడిపిలోకి భారీ చేరికలు

**- ఆహ్వానించిన అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు**




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఐ.పోలవరం పంచాయతీ పరిధిలో గల పెదపూడి గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చి బాబు, రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి మరియు గుత్తుల వెంకన్న సమక్షంలో సుమారు 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకోవటం జరిగింది. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన అనంతరం బుచ్చిబాబు మాట్లాడుతూ వైసీపీ పాలన పట్ల విసుగు చెంది, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వటం శుభ పరిణామన్నారు.గుత్తులసాయి మరియు వెంకన్నబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొంటూ, ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుని మరియు ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, మోకా ఆనంద్ సాగర్,మండలఅధ్యక్షులురాయపురెడ్డి నీలాకంటేశ్వర్ రావు, గంజా సుధాకర్, జనసేన నాయకులు దేవు రాంబాబు, రాయపురెడ్డి బాబీ, సవరపు వెంకట్,కొప్పిశెట్టిగణేష్,ఇళ్ల నారాయణ, పాటి వీరన్నబాబు, సానబోయిన రామకృష్ణ, సానబోయిన కాశీ ఈశ్వర్‌రావు, వనచర్ల వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ సాగిరాజు సూరిబాబు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు పిన్నమరాజు శివ, కాకర్లపూడి బుజ్జి, దాట్ల సతీష్, ముదునూరి లింగమూర్తి రాజు, గుత్తుల సుబ్బారావు, పిల్లా గోపాలకృష్ణ, రాయపురెడ్డి చిట్టిబాబు, నల్ల రాంజీ , గుర్రాల శ్రీను, కాశీ చిరంజీవి, కాశీ భాస్కర్‌రావు, మద్దిరెడ్డి కుమార్, ఇందుగుల సూరిబాబు, విధులూరి కాళహస్తి, ప్రత్తి నాగబాబు, నంబు వాసు, దంగుడుబియ్యం రాంబాబు, ఆరిగెల గోపి, దంగుడుబియ్యం మోహన్, బొంతు ప్రసాద్, వాసంశెట్టి పోలరాజు, ఇళ్ల రాంబాబు మరియు వార్డ్ ఇంచార్జి కెవిఎస్ఎస్ రాజు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వై. ఎస్.అర్. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా కాకినాడ రూరల్ వైద్యనగర్ లో ఉన్న వై. ఎస్.అర్. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమంలో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆ పార్టీ కాకినాడ రూరల్ అభ్యర్థి కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.అర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** జగనన్నను, జగ్గిరెడ్డి అన్నను గెలిపించుకోవడమే మా ధ్యేయం అంటూ రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో 40 మంది వాలంటీర్లు, ఆలమూరు మండలం చింతలూరు గ్రామానికి చెందిన మొత్తం 21 మంది వాలంటీర్లు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డిని రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలోని స్వగృహం వద్ద కలిసి, చిర్ల గెలుపు కోసం, జగనన్న గెలుపుకోసం కృషిచేస్తామని తెలియచేశారు.ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా ప్రతీ పథకం ఇంటి వద్దకే అందించామని, ఉన్నత వర్గాల వారికి కూడా ప్రభుత్వ కార్యాలయాలలో ఏ విధమైన అవసరం ఉన్నా సహాయపడ్డామని, వై.యస్.ఆర్. పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే ఉదయాన్నే అందించేవారిమని, చంద్రబాబునాయుడు సూచనలతో ఒక సంస్థ చేసిన పిర్యాదు వలన నేడు వై.యస్.ఆర్. పెన్షన్ కానుక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారని, మమ్మల్ని మీరేం చెయ్యలేరు ఎలక్షన్ కోడ్ ఉండగా అని బెదిరించిన కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు రాజీనామా చేసి ప్రజలలోకి వెళ్ళి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చిర్ల జగ్గిరెడ్డి గారి గెలుపుకు, జగనన్న గెలుపుకు కృషి చేస్తామని, వాళ్ళ గెలుపును ఇంక ఎవరు అడ్డుకోలేరని అన్నారు. నియోజకవర్గంలో మరింతమంది రాజీనామాలు చేయనున్నారు, పొత్తు పార్టీలు తుడిచిపెట్టుకుపోనున్నాయని అన్నారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేసి, ఇప్పుడు మా గెలుపుకు కృషి చెయ్యడానికి సిద్ధం అయిన వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మధుస్ కేఫ్ ఎండి మధు వీరేష్‌తో ఏకాంత చర్చలు

- కాకినాడ ఎంపి ఎన్నికల కమిటీ సభ్యుడిగా నియామకం
- బలమైన కాపు కుటుంబ బలంగల మధువీరేష్
- కరప మండలంలో గట్టిపట్టు..పదివేలకు పైగా ప్రజలను ప్రభావం చేయగల సత్తావుంది..
- మధు వీరేష్ తాత మాజీ ఎమ్మెల్యే
- ఎందరో యువతకు దారి చూపిన నాయకుడు మధు వీరేష్
- జనసేనాని సేవలో పదిఏళ్లుకుపైగా
- మధుస్ కేఫ్ తో నగర ప్రజలకు చేరువ
- వీరిద్దరి భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మధుస్ కేఫ్ అధినేత, కరప గ్రామానికి చెందిన దేవు మధు విరేష్‌తో మంగళవారం ఉగాధి పర్వదినం సందర్భంగా నూతన గృహ ప్రవేశం కార్యక్రమం అనంతరం సమావేశం అయ్యారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ లోనూ తరువాత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో మధు వీరేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా ప్రజల్లో గుర్తింపు కూడా వచ్చింది. అయితే జనసేన పార్టీ అభివృద్ధికి పవన్ తో కలసి తీవ్రంగా పనిచేసారు. ఆయనకు రుచికరమైన విందు ఏర్పాట్లు మధు వీరేష్ ప్రత్యేకంగా చేసుకొనేవాడు. అయితే గత సంవత్సరం డిసెంబర్‌లో కోట్లాది రూపాయలతో మధుస్ కేఫ్ ఏర్పాటుచేసి కాకినాడ నగర ప్రజల మన్ననలు అందుకొని వ్యాపారవేత్తగా విజయం సాధించారు. ఈ క్రమంలో కొంత రాజకీయాలను ఆయన పక్కనపెట్టి పూర్తిగా వ్యాపారం, యువతకు క్రికెట్‌లో సేవకి సమయం కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం వచ్చినపుడు నుంచి మధు వీరేష్ కనపడకపోవడంతో ఉగాది రోజు కబురు పంపారు. ఆయన వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. వెంటనే కాకినాడ పార్లమెంట్ ఎన్నికల కమిటీ సభ్యునిగా నియమించారు. అటు ప్రజారాజ్యం, ఇటు జనసేనలో మధు వీరేష్ కీలకపాత్ర పోషించారు. దీంతో అతని సేవలు గుర్తించిన పవన్ కళ్యాణ్ స్వయంగా పిలిపించారు. ఏకాంతంగా అరగంట పైగా చర్చించారు. పవన్ తనపై చూపిన ఆదరణ పట్ల మధు వీరేష్ పొంగి పోయారు. కృతజ్ఞతలు తెలియజేసారు.

## స్వార్థ రాజకీయాల కోసం వాలంటీర్ల జీవితాలతో ఆటలాడుకుంటున్న వైసీపీ

**- 6వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ స్వార్థ రాజకీయాల కోసం వాలంటీర్లు చేత బలవంతపు రాజీనామాలు చేయించి వారి జీవితాలతో వైసిపి పార్టీ నాయకులు ఆటలాడుకుంటున్నారని, ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 6వ డివిజన్ నందు కొండబాబు పర్యటించి, ఐదేళ్ల కాలంగా కాకినాడ నగరంలో వైసిపి పార్టీ సాగిస్తున్న అరాచక పాలనను వివరిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం అందించు సంక్షేమ పథకాల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు వేతనాల పెంపుపై తీపి కబురు అందించడం జరిగిందని, ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక, తన చదివిన చదువుకి తగిన ఉద్యోగం కాకపోయినా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో నిరుద్యోగ యువత వాలంటీర్ల ఉద్యోగంలో చేరి ప్రజలకు సేవలు చేస్తుంటే, నేడు వైసిపి పార్టీ నాయకులు ఓటమి భయంతో కుట్ర రాజకీయాలు పన్నుతూ వాలంటీర్లు చేత బలవంతపు రాజీనామాలు చేయించి, వారిని రాజకీయాలలో కార్యకర్తలగా వినియోగించుకోవడానికి సిద్ధపడడం సిగ్గుచేటని, వాలంటీర్లు వ్యవస్థను తెలుగుదేశం పార్టీ కొనసాగించడం జరుగుతుందని, రాబోయే తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో వాలంటీర్ల వేతనాలు 5000 నుండి 10,000 పెంచి, వారికి ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా వారు చదివిన చదువుకి తగ్గ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని కొండబాబు తెలిపారు. వైసిపి నాయకులు చేస్తున్న కుట్ర రాజకీయాల్లో పడకుండా వాలంటీర్లు జాగ్రత్త పడాలని, వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలుగా నష్టపోవడం జరిగిందని, గాడి తప్పిన ఏ వ్యవస్థనైనా సరియైన గాడిలో పెట్టాలంటే అది ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, బొడ్డుపల్లి నాని, శ్రీను, బొంతు సత్యనారాయణ ప్రసాద్, ఏడిద శ్రీను, రాయుడు లక్ష్మణరావు, చిట్నీడి దారా ప్రసాద్, సల్మాన్, బత్తుల ఉమా, దూలపల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎన్నికల కమిటీ సభ్యులుగా నల్లా శ్రీధర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంటు ఎన్నికల కమిటీ సభ్యులుగా అమలాపురానికి చెందిన నల్లా శ్రీధర్ ను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా నల్లా నియామకం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు యళ్ల దొరబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో అత్యంత వైభవంగా ఉగాది వేడుకలు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో మంగళవారం ఉగాది సందర్భంగా ప్రధాన ఆలయమంతా వివిధ రకముల పుష్పములతో అలంకరించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యములు నడుమ తీసుకుని వచ్చి అనివేటి మండపంలో అత్యంత సుందరముగా వివిధ రకముల పుష్పములతో అలంకరించి సింహాసనం పై ఆసీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవ మూర్తులను వెండి రథంపై ఆసీనులను గావించి ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తుల స్వామి నామస్మరణ మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఉగాది సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధికి నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. కళ్యాణ వేదిక వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రామాలయం ఎదురుగా ఉన్న సెక్యులర్ వద్ద వచ్చిన భక్తులకు మజ్జిగ వితరణ చేశారు. వచ్చిన భక్తులకు దర్శనం క్యూలైన్లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా పిఆర్ఓ విభాగం వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.





# ఘనంగా క్రోధి నామ సంవత్సర వేడుకలు









### - జిల్లాకు నూతన సంవత్సర శోభ
### - ప్రత్యేక ఆకర్షణగా పవన్ కళ్యాణ్

**కాకినాడ,మేజర్న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు శ్రీ క్రోధి నామ సంవత్సర తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. పంచాంగ శ్రవణాలు జరిపించారు. అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పండిత గోష్టి జరిగింది. స్వామివారి ఆదాయ, వ్యయాలు గురించి పండితులు వివరించారు. అదేవిధంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రం, శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం, తాటిపర్తి అపర్ణ దేవి ఆలయం, కోటిపల్లి సోమేశ్వర స్వామి, ద్రాక్షారామ,సామర్లకోట,భీమేశ్వర స్వామి, వాడపల్లి వెంకటేశ్వర స్వామి, అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి, మురముళ్ళ వీరేశ్వర స్వామి, అంతర్వేది, కోరుకొండ, పుట్టకొండ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, కాకినాడ జగన్నాథపురం, గాంధీ నగర్, వెంకట్ నగర్ వెంకటేశ్వర స్వామి ఇలా అన్ని ప్రముఖ ఆలయాలలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, మూడు జిల్లాల ఎండోమెంట్ ఆఫీసర్లుపులినారాయణమూర్తి, నాగమల్లేశ్వరరావు, సోమరాజు, ఇన్స్పెక్టర్లు బాబు, బాలాజీ, వడ్డి పనింద్ర కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. అన్ని ఆలయాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఇక ఆలయాలలో కూడా పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. ఈఓలు సౌజన్య, ముదునూరి సతీష్‌రాజు,తారకేశ్వరరావు,మాచిరాజు లక్ష్మీ నారాయణ, ఆర్.వి. చందన, వడ్డాది సత్తిబాబు, తిరుమల రవితేజ, కృష్ణ చైతన్య ఏర్పాట్లు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్నారు.

దీంతో ఆయన నివాసం ఉండేందుకు చేబ్రోలులో మూడంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నారు.ఇదేరోజు ఉదయం అయిన నూతన గృహప్రవేశం చేశారు. ఉగాదివేడుకలుఅక్కడే నిర్వహించుకున్నారు. ఆయన సోదరుడు నాగేంద్రబాబు, పిఠాపురం పార్టీ టిడిపిఇన్చార్జి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ఎంపీ రఘురామకృష్ణంరాజు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భవన యజమాని నాగేశ్వరరావుదంపతులు గుమ్మడికాయ దిష్టి తీసి సాదరంగా పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించారు. జిల్లాలోని పలు అమ్మవారి క్షేత్రాలలో మంగళవారం కూడా జాతరలు నిర్వహించారు. నూకాలమ్మ గుడి వద్ద భక్తులు బారులు తీరారు. ప్రతి ఆలయంలో అదేవిధంగా పలువురు పెద్దల నివాసాలలో, ఆయా రాజకీయ పార్టీల నేతలు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమతమ నివాసంల వద్ద ప్రత్యేకంగా పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు కలిసి ప్రభుత్వం తరఫున ఆయా జిల్లా కేంద్రాలలో ఉగాది వేడుకలు జరిపారు. పంచాంగ శ్రవణం చేయించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రజాప్రతినిధులు ఎవరూ లేకుండా అధికారులు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోరాజు మారుతాడు, కేంద్రంలోఅదేరాజుకొలువు తీరుతాడంటూ కొలువురు పంచాంగ కర్తలుజోస్యం చెప్పారు. అతివృష్టి,అనావృష్టి నెలకొంటుంది, అనారోగ్యం ప్రభలుతుంది, పాడిపంటలు ఓ మోస్తరుగా ఉంటాయి, కొన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయి, విద్యార్థులు మరింత మెలుకువగా ఉండాలి అని ప్రముఖ పంచాంగ కర్త సరిపిల్ల శ్రీరామచంద్రమూర్తి సిద్ధాంతి తెలిపారు. నారా లోకేష్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగం శ్రవణానికి శ్రీరామచంద్రమూర్తి సిద్ధాంతి విచ్చేశారు. నూతన తెలుగు సంవత్సరాది వేడుకలతో జిల్లా శోభాయమానంగా వెలుగొందింది.

ఎక్కడ చూసినాఉగాదిపచ్చడిపంపిణీ చేశారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఆయా నియోజక వర్గంలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతర రాజకీయ నాయకులు తమ తమ నివాసాల వద్ద పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసి తమ కార్యకర్తల ను పిలిపించుకుని విందు ఏర్పాటు చేశారు.

## కోనసీమ తిరుమలలో క్రోదీనామ ఉగాది వేడుకలు

### - ఘనంగా అధ్యయనోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం క్రోధి నామ ఉగాది సంవత్సర వేడుకలు అధ్యయనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉగాది సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పుష్పాలంకరణ చేశారుభక్తులు ఉగాది సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఆలయంలో అయిదు రోజులు పాటు జరిగే అధ్యయనోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మంగళవారం ఆలయ ప్రాంగణంలో చతుర్వేద పారాయణం, ద్రవిడ వేదపారాయణం తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆళ్వార్ సేవ గరుడ వాహన సేవ, సింహ వాహన సేవ, హంస వాహన సేవ, పల్లకి పై స్వామి వారి గ్రామోత్సవం,చంగోళంపారాయణం, పరమపదోత్స వం, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మార్పు ఎక్కడ..?

### -కష్టంలోనూ బిడ్డలకు తల్లీ అండగా



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** మార్పు కోసం ప్రభుత్వం చేసే ప్రయత్నాలుప లిస్తున్నా యా..!ఫలితాలిస్తున్నాయా..! ఐ.టి.డి.ఏ. ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు వెచ్చించి ఏజెన్సీ వాసుల జీవన విధానంలో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలు సత్ఫలితాలు ఇవ్వడంలేదని వాదనలు వినిపిస్తున్నాయి. ఇంకా విద్యుత్ సరఫరా లేని గ్రామాలు ఉన్నాయి. రోడ్డు సౌకర్యాలు లేని పల్లెలు ఉన్నాయి.పాఠ శాలలుపూర్తిగాలేనిఊ ర్లు ఉన్నాయి. అనడంలో అతిశయోక్తి కాదేమో. ఏం జరుగుతోంది, ఏం జరుగబోతోంది, కోట్లాది రూపాయలను,ఐ.టి.డి.ఏ.ఎక్కడఖర్చు పెడుతోంది.చట్టాలు ఉన్నా సబ్సిడీపై అన్నీ సమకూర్చినా ఎందుకు అభివృద్ధి సాధించలేక పోతున్నారు.రిజర్వేషన్లు కల్పించిమెండుగా అవకాశాలు వచ్చినప్పటికీ లోపంఎక్కడ ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో మన్యం గిరిజన వాసులకు ఇప్పటికీ పేదరికంక ష్టాలుతొలగి పోలేదనేవాద నలు వినిపిస్తున్నాయి. ఏళ్లతరబడి రిజర్వేషన్లు, అవకాశాలు ఉన్నప్పటికీ అభివృద్ధి ఎక్కడ కుంటుపడుతుంది.ఆతల్లీ తన ఇద్దరి బిడ్డల సంతానంతో ఎర్రని ఎండను లెక్కచేయకుండా అడవిలో ఒంటరి పోరాటం,ఆరాటం దేనికోసం బువ్వకోసం, భుక్తికోసం, జానాడు పొట్టకోసం,కనీసం ఒంటికి బట్టలు కూడా సరిగాలేని వాళ్ళనుచూస్తే వారి జీవనవిధానంలో సమూల మార్పులు సాధ్యమయ్యేనా గట్టి ప్రయత్నాలు కావాలి.బినామీ వ్యవస్థ సమూలంగా లేకుండా చేయాలి. ఏజెన్సీ గిరిజన పుత్రులు ఏలాంటి పరిస్థితిల్లో ఉన్నారోఈ ఫొటో చూస్తే ఇట్టే అర్థం అవుతుంది.

## ఎమ్మెల్యే తలారి కార్యాలయంలో పంచాంగ శ్రవణం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కార్యాలయంలో మంగళవారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రముఖ పండితులు డాక్టర్ దోర్బల ప్రభాకర్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనుకున్న వారికి ఏ గ్రహాలు హాని చేయవని అన్నారు. భగవంతుడు అంతటా ఉన్నాడని అనుకున్న వారికి భగవంతుడు ఎల్లవేళలా కాపాడతాడు అన్నారు. ఏ పని చేపట్టిన దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని హితవు పలికారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలకు శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తారని అన్నారు. రైతులు చిరుధాన్యాలతో, పాడిపంటలతో రాష్ట్ర మంత్రుల సుఖశాంతులతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీకి కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పదవికి రాజీనామా చేసిన పసలపూడి భద్రయ్య



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం పెరవలి గ్రామస్తులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కుమ్మర శాలివాహన జిల్లా అధ్యక్షుడు ఆయన పసలపూడి భద్రయ్య ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి మరియు వైఎస్ఆర్సిపి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9వ తేదీ మంగళవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ తన అనుచరులు కోరిక మేరకు తాను వైఎస్సార్సీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను తెలుగుదేశం పార్టీలో చేరాలని అనుచరులు ఒత్తిడి మేరకు నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఏప్రిల్ 10వ తేదీ నిడదవోలు లో జరిగే ప్రజా గళం సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బురుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని భద్రయ్య అన్నారు.


## ఈ క్రోధి నామ సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలి -కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఈ నూతన సంవత్సరం క్రోధి నామ సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలని నిడదవోలు ఉమ్మడి అభ్యర్థి కందల దుర్గేష్ అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఏప్రిల్ 9వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం లోని ముక్కామల ఉమ్మడి వారి పాలెం గ్రామాలలోని దేవాలయాలు సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌కు పార్టీలకు అతీతంగా మహిళలు యువతి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ట్రేడ్ మార్క్ అయిన ఎర్ర కండువాలు వేసుకుని తమ సంఘీభావం తెలియజేశారు. వారి ఆనందాన్ని అభిమానాన్ని చూసిన దుర్గేష్ మాట్లాడుతూ ఇంతటి అభిమానాన్ని తాను ఊహించలేదని మీ అభిమానానికి తనకు మాటలు కూడా రావడం లేదు అని సంతోషం వ్యక్తం చేస్తూ తాను విజయం సాధించాక మిమ్మల్ని అందరిని కలిసి మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గేష్ వెంట జనసేన తెలుగుదేశంపార్టీనాయకులుకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిక పంపిణీ చేసిన జన సైనికులు

### -మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆశయాల నివృత్తి కోసం భక్తులకు మజ్జిక పంపిణీ కార్యక్రమం,సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా నడవాలని,ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు బాగులఅంజనరావు,పెట్ల నాగేంద్ర,యూత్ నాయకులు పెదపెట్లపవన్ కళ్యాణ్,పరంకుశం మణికంఠ,ముంజపు సాయి, కోట్ల సాయిబాబు, పెదపెట్ల సాయిరాం, అచ్చిరాజు, కోట్ల వినయ్ మరియు పెద్దయెత్తున భక్తులు జనసైనికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారములు-2024

### -దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో వేద పండితులకు సత్కార్యం -కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారములు -2024 కింద వేద, ఆగమన పండితులను సత్కరించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత తెలియ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారములు-2024 వేడుకలను పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ప్రతి ఏడాది ఉగాది పండుగ సందర్భంగా వేద, ఆగమన పండితుల సత్కరించడం సంప్రదాయంగా జరుపుకోవడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పండితులకు నగదు పురస్కారాన్ని, మెమెంటో అందచేసి, శాలువా తో సత్కరించడం జరిగిందనీ తెలియ చేశారు. రానున్న ఎన్నికల్లో పూర్తి స్థాయిలో విజయవంతంగా ఎన్నికల నిర్వహణలో అందరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

-సత్కార గ్రహీతలు: తంత్రసార ఆగమం పండితులు అప్పలి వరాహ నరసింహారావు, అర్చకులు , శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్, విజ్జేశ్వరం గ్రామం, నిడదవోలు మండలం - నగదు పురస్కారం రూ.10,116/-, వైఖానస ఆగమన పండితులు శ్రీ అగ్నిహోత్రం వెంకట సీతారామానుజా చార్యులు, అర్చకులు -శ్రీ వెంకటేశ్వర & శ్రీ సీతారామ స్వామి దేవాలయం, గోపాలపురం - నగదు పురస్కారం రూ.10,116/-, శైవ ఆగమన పండితులు శ్రీ చెరుకూరి భీమశంకరం, అర్చకులు, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం, రాజమండ్రీ - నగదు పురస్కారం రూ.10,116/-, శైవ ఆగమన పండితులు శ్రీ రుద్రపాక శేషగిరి రావు, అర్చకులు - శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం, అన్నదేవరపేట గ్రామం, తాళ్ళపూడి మండలం - నగదు పురస్కారం రూ.1,116/- (ఈయన తరపున దేవాదాయ శాఖ అధికారులు అందుకున్నారు)వైఖానస ఆగమన పండితులు శ్రీ పొన్నూరి అనంత సత్య వల్లభాచార్యులు, అర్చకులు , - శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ధవళేశ్వరం - నగదు పురస్కారం రూ.1,116/-, శైవ ఆగమన పండితులు శ్రీ పూజ్యం శంభుప్రసాద్, అర్చకులు, శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, వడిశలేరు - నగదు పురస్కారం రూ.1,116/-, ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ అధికారి వి. సోమరాజు, వివిధ ఆలయాల ఈ వో, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## భీమేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న వసంత నవరాత్రి మహోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నంది మండపంలో తొలుత విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తదితర పూజలతో నవరాత్రి పూజలు ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో అర్చకులు చెరకూరి రాంబాబు శర్మ , సన్నిధి రాజు వెంకన్న శర్మ ,సత్యనారాయణమూర్తి ,వినయ్ శర్మ , తదితర అర్చకులు స్వామివారికి అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఈ పూజలో సామర్లకోట మండల తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జె రామారావు, పారిశ్రామికవేత్త బిక్కిన పరమేశ్వర సాయి సత్యనారాయణ దంపతులు, బిక్కిన రాజశేఖర్ దంపతులు, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, పలువురు భక్తులు పాల్గొన్నారు.**-జోరుగా పంచాంగ శ్రవణాలు**: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది వేడుకలు పురస్కరించుకుని పలు ఆలయాల్లో జోరుగా పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. భీమేశ్వర ఆలయంలో పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, ప్రాచీన భూదేవి సమేత మాండవ్య నారాయణ స్వామి ఆలయంలో మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తాడా హనుమాన్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేపట్టారు. అలాగే స్థానిక గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో స్థానిక బల్ల మార్కెట్లో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏటా మాదిరిగా పంచాంగ శ్రవణం చేపట్టారు. స్థానిక కంచి మహాసంస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దాపురం రోడ్డులోని స్వయంవరం పార్వతి దేవి అమ్మవారి ఆలయంలో వసంత నవరాత్రి పూజలు కీర్తిశేషులు చంద్రాభట్ల చింతామణి గణపతి శాస్త్రి సోదరుడు పతంజలి శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా ప్రారంభించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన బిజెపి కూటమితో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అవుతుంది


### - ఉమ్మడి రూరల్ శాసనసభ అభ్యర్థి పంతం నానాజీ





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాబోయే రోజుల్లో టిడిపి జనసేన బిజెపి కూటమితో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఉమ్మడి రూరల్ శాసనసభ అభ్యర్థి పంతం నానాజీ ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ టిడిపి కో-కోఆర్డినేటర్ కటకంసెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి రూరల్ శాసనసభ అభ్యర్థి పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పంతం నానాజీ మాట్లాడుతూ ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో టిడిపి జనసేన బిజెపి కూటమితో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో పంతం నానాజీ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని, రాష్ట్రంలో కూటమి విజయంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, దేశంలో ప్రధానిగా నరేంద్ర మోడీ విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, కాకినాడ రూరల్ మండల అధ్యక్షులు సీతయ్య దొర, నురుకుత్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, నన్ను దొరబాబు, మట్టా ప్రకాష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లబత్తుల అప్పారావు, కౌజు నెహ్రూ, మాజీ సర్పంచ్ ఎజ్జల బాబ్జి, లావణ్య, నాగమణి, వెంకటలక్ష్మి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలో ని రాజవొమ్మంగి లో మంగళవారంస్థానిక పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలోకింద్రరోడ్ జంక్షన్ వద్ద ఎస్ ఐ వెంకయ్య తో వెళ్లి ప్రతీ వాహనాన్ని నిశితంగా పరిశీలించారు.వచ్చే ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున కారు డిక్కీలు తనిఖీ చేశారు. నగదు, సారాయి, గంజాయి, మారక ద్రవ్యాలు అక్రమ రవాణా నివారించడంలో భాగంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని సీఐ స్వామినాయుడు తెలిపారు.ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వచ్చి పోయే వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులతో సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ వాహనదారులు అందరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రాజవొమ్మంగి ఎస్సై యస్ . వెంకయ్య , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
10 ఏప్రిల్ 2024


## అన్నవరప్పాడు వెంకన్న సన్నిధిలో క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉగాది సందర్భంగా ఏప్రిల్ 9వ తేదీ మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో సూరంపూడి ఫణి కుమార్ శర్మ (వేద పండిట్) క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణము నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఏ రాశుల వారికి భాగుంటుంది ఆదాయ వ్యయాలు వంటివి విపులంగా భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామస్తులు భక్తులు విశేషంగా పాల్గొన్నారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు.

## “ఉగాది “ హిందువులకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** హిందూ సాంప్రదాయంలో ఉగాది పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని శ్రీ గంగా హెచ్ పి మేనేజింగ్ డైరెక్టర్, మరియు ఐలా గౌరవ సెక్రెటరీ తలాటం గంగాధర్ రావు తెలిపారు. కొత్త పనులు ప్రారంభించడం, నూతనంగా రికార్డులు ప్రారంభించడం, వంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడం, ఉగాది రోజున చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం ఉగాది సందర్భంగా తన సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం నిర్వహించి, అనంతరం తన కంపెనీలో ఉన్న సిబ్బందికి స్వీట్ బాక్సు, నగదు,ను తలాటం గంగాధర్ రావు చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కంపెనీలో పని చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్ లకు, సిబ్బందికి ప్రతి సంవత్సరం ఉగాదికి, విజయదశమికి, నూతన సంవత్సరమునకు, స్వీట్లు, నగదు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం ఉగాది కి కూడా ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, గ్యాస్ డెలివరీ బాయ్స్, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం నుండే మార్పు ప్రారంభం కావాలి

### - చేబ్రోలులో పవన్ కళ్యాణ్ ఉగాది వేడుకలు





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జనసేన టిడిపి బిజెపి రాష్ట్రవ్యాప్తంగా విజయభేరి మోగించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జనసేనపార్టీ అధినేత పవర్‌స్టార్‌పవన్‌కళ్యాణ్ తెలియ పరిచారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో మంగళవారం ఆయన నూతన గృహప్రవేశం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వేద పండితులు పంచాంగ శ్రవణం వినిపించి ఆశీర్వ వచనాలు అందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ దంపతుల చేతుల మీదగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఉగాది పచ్చడి అందించి ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ వేద పండితులను సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే క్రోధి నామ సంవత్సరం పంచాంగ పటాలను అందజేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీక్రోధనామ సంవత్సరంలో రైతులు రైతు కుటుంబాలు పాడి పంటలు సమృద్ధిగా అందాలని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలని,రాష్ట్రంలో పనిచేసే ఉద్యోగులకు ఒకటవ తేదీనే వేతనాలు అందాలని, వాణిజ్య సంఘాలకు వ్యాపారులకు లాభదాటుగా ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇందుకు పిఠాపురం నియోజకవర్గం నుండే మార్పు ప్రారంభం కావాలని పవన్ పిలుపునిచ్చారు. శ్రీ పురుహూతిక అమ్మవారి ఆశీర్వచనాలు, బంగారు పాప అండదండలు పిఠాపురం నియోజకవర్గం విజయ ప్రస్థానం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. తాను పిఠాపురం నుంచి పోటీ చేయాలని మొదట నుండి కోరుతున్న ఓదూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఉగాది వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన పవన్ కు మహిళలు గుమ్మడికాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, వేములపాడు సంజయ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి ఉదయ్, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్, శివకుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, పలువురు వీర మహిళలు, జన సైనికులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నెలాఖరులోపు ఐదు శాతం రాయితీ

### -కమిషనర్ కె.వి పద్మావతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్నులు ఏకమొత్తంగా ఈ నెలాఖరు 30వ తేదీలోపు చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తున్నామని కమిషనర్ కెవి పద్మావతి తెలిపారు. ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుర పరిపాలన శాఖ ఉత్తర్వుల ప్రకారం ఆస్తిపన్నులు చెల్లింపు ఏకమొత్తంగా చెల్లించే వారికి ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. చెల్లించే మొత్తం ఐదు శాతం రాయితీ తగ్గించి చెల్లించాల న్నారు. ఈ మేరకు పుర పాలక సంస్థ కార్యాలయంలోనూ, పట్టణ పరిధిలోని సచివా లయాల్లోనూ చెల్లించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నేడు తెరపడనున్న అనపర్తి అభ్యర్థి ఉత్కంఠ





**అనపర్తి, మేజర్ న్యూస్ :** పొత్తుల్లో భాగంగా అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా ఉమ్మడి కూటమి తరపున బిజెపికి చెందిన మాజీ సైనికుడు యం. శివరామ కృష్ణంరాజుకు కేటాయించిన విషయం తెలిసినదే. కానీ బిజెపితో పొత్తు ఏర్పడక ముందే తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మొదటి లిస్టులోనే నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తదుపరి జరిగిన బిజెపి పొత్తుల్లో అనపర్తి అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామకృష్ణారెడ్డికి కాకుండా బిజెపి అభ్యర్థి శివరామకృష్ణంరాజుకు కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు రచ్చ రచ్చ చేశారు. నాయకులు, కార్యకర్తలు నిర్ణయం ప్రకారం రామకృష్ణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం కోసం ప్రజల వద్దకు వెళ్లగా, రామకృష్ణారెడ్డికి ప్రజలనుంచి వచ్చిన మద్దతు, విశేష స్పందనకు అనపర్తి అసెంబ్లీ అభ్యర్థి విషయమై కూటమి నాయకులు పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనపర్తి అసెంబ్లీ టికెట్ రామకృష్ణారెడ్డి కేటాయిస్తున్నట్లు ప్రకటన చేసినట్లుగా నల్లమిల్లి అన్నారు. బిజెపి మాత్రం ప్రకటించిన అభ్యర్థిని మార్చే ఉద్దేశం లేదని చెబుతున్నట్లు సమాచారం. బిజెపి అభ్యర్థి పోటీలో ఉంటే పోటీలో పస ఉండదని, వార్ వన్ సైడ్ గా ఉంటుందని ప్రత్యర్థికి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చే అవకాశాలు ఉన్నాయని, అంతేకాకుండా ఉమ్మడి కూటమి పార్లమెంట్ అభ్యర్థి పురందేశ్వరి పై ఎఫెక్ట్ ఎక్కువగా పడే అవకాశాలు ఉన్నాయని, పురందేశ్వరి కూడా ఓటమి చవి చూడక తప్పదని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటు న్నారు. బిజెపి ప్రచారం నియోజకవర్గంలో యధావిధిగా సాగుతుంది. నల్లమిల్లి ప్రచారం కూడా యధావిధిగా సాగుతుంది. ప్రతి అసెంబ్లీ స్థానంలోనూ బలమైన అభ్యర్థులకు టికెట్ కేటాయించాలని ఉమ్మడి కోటమ నాయకులకు గతంలో నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో నల్లమిల్లి సమావేశమై అనపర్తి అసెంబ్లీ అభ్యర్థి విషయమై చర్చలు జరిపారు. నల్లమిల్లిని బిజెపి కండువా కప్పుకోమని, బిజెపి తరఫున అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయమని బిజెపి నాయకులు చెప్పినట్లు సమాచారం. అందుకు నల్లమిల్లి ససేమిరా అన్నట్లుగా తెలుస్తుంది. అసలు అనపర్తి అసెంబ్లీ టికెట్ ఎవరికి కేటాయిస్తారన్న అంశం పై నేడు తేలనుందని, చంద్రబాబు నాయుడు మాటలు నిలబెట్టుకుంటారా, బిజెపి నాయకులు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదంటారా అన్నది నేడు తెరపడ నుందని సమాచారం. అనపర్తి అభ్యర్థిగా నల్లమిల్లిని ప్రకటించకుంటే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనుకుంటున్నారు.

## యువ కవికి ఉమర్ ఆలీషా ఉగాది పురస్కారం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణానికి చెందిన యువ కవి, చిందాడ చిన్నోడు మాస్టారుకి డాక్టర్ ఉమర్ ఆలీషా ఉగాది పురస్కారం లభించింది. క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని కొమరాలిష్య నూతన ఆశ్రమ ప్రాంగణంలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో యువకవి చిన్నోడికి ఉమర్ అలీషా చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందించారు. తెలుగు సాహిత్య రంగానికి చిందాడ చిన్నోడు చేసిన సేవలకు గౌరవ సూచికముగా డాక్టర్ ఉమర్ అలీషా ఉగాది పురస్కారం అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చిన్నోడు మాష్టారు మాట్లాడుతూ... నూతన తెలుగు వాచకంలో డాక్టర్ ఉమర్ ఆలీషా పై “జలియన్ వాలా బాగ్” అనే దేశభక్తికి సంబంధించిన అంశంపై పదో తరగతి పాఠ్యపుస్తకము నందు పాఠం ఇవ్వడం జరిగిందన్నారు. యువ కవిగా, తెలుగు రచయితగా పాఠ్యపుస్తక రచయితగా, యూట్యూబ్ లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా అనేకమైన వీడియోలు రూపంలో తరగతులు బోధిస్తూ... చేస్తున్న సేవలకు గాని చిన్నోడు మాష్టారుకి ఉమర్ అలీషా పురస్కారం ఇవ్వడం పట్ల మల్లం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి భాస్కరరావు మరియు తోటి ఉపాధ్యాయులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ పీఠంలో ఘనంగా ఉగాది వేడుకలు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడరూరల్ మండలం రమణయ్యపేటలో వేంచేసి ఉన్న శ్రీ పీఠంలో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సుందరేశ్వర సమేత ఐశ్వర్యాంబిక అమ్మవారికి అర్చకులు పూజలు అనంతరం భక్తులకు రూపాయి నాణేలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ పీఠాన్నిదర్శించిఅమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## ‘గోవిందగిరి’ పై ఘనంగా ఉగాది వేడుకలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గోవిందగిరిపై అత్యంత ఘనంగా ఉగాది వేడుకలు మంగళవారం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం సమీపంలోని గోవింద గిరిపై శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యక్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఉగాది వేడుకలు కన్నుల పండుగగా తిరుమల మాదిరిగా నిత్య పూజా కైంకార్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.00 గంటలకు ఉగాది ఆస్థానం (పంచాంగ శ్రవణం) మధ్యాహ్నం విశేష అన్న సమారాధన గురుప్రసాద్ (రాజమండ్రి భక్తులు), ఆలయ అధికారులు నారాయణరాజు, శివరామ్, సిబ్బంది ఆధ్వర్యంలో చేసారు. ఆస్థానం (పంచాంగ శ్రవణం)కార్యక్రమం అర్చకులు శ్రీ మణికంఠ, పార్థ శ్రీనివాస్, వేద పండితులు సాయిరాం శర్మ చేశారు. ఈసందర్భంగా ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లడుతూ భక్తులు, దాతలు సమర్పించిన విరాళాలతో పుష్పాలంకరణ, వస్త్ర సమర్పణ, అన్న ప్రసాద వితరణ చేసారన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించి ఆస్థాన కార్యక్రమం కనులారా చూచి కర్ణ శ్రవణానందం పొందడంతో పాటు శ్రీవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి తన్మయత్వం పొందారన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని విశేష సేవలు అందించిన సేవకులకు, ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయంగా ప్రచార భాగస్వాములుగా సేవలను అందిస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## శ్రీ మరిడమ్మ దేవస్థానంలో పంచాంగ శ్రవణం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భముగా శ్రీ అమ్మవారిని ప్రత్యేక పూల అలంకరణ చేశారు. మంగళవారం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానము నందు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. రామమోహన్ రావు ఆధ్వర్యంలో ఉదయం 10 గం ల నుండిపంచాంగ శ్రవణం నిర్వహించారు . అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, పులిహోర ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించి కొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వేద పండితులు, సిబ్బంది ఆశాధులు, భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా తుమ్మల రామస్వామి

### - కాకినాడ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కమిటీ ఏర్పాటు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా తుమ్మల రామస్వామి (బాబు) నియమితుల య్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మంగళవారం నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా రెండు శాసన సభ నియోజక వర్గాలకు ఇంఛార్జిలను నియమించారు. జగ్గంపేట నియోజకవర్గానికి ఇంఛార్జ్‌గా ఉన్న పాటంశెట్టి సూర్యచంద్ర ను తొలగించారు. ఆ స్థానంలో తుమ్మలపల్లి రమేష్ ను నియమించారు. దర్శి నియోజకవర్గానికి ఇంఛార్జ్‌గా గరికపాటి వెంకట్‌కు బాధ్యతలు అప్పగించారు. ఉంగుటూరు అసెంబ్లీ స్థానం ఎన్నికల నిర్వహణ సమన్వయకర్తగా వట్టి పవన్‌ను నియమించారు. కాకినాడ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ కార్యదర్శిగా శ్రీ తోట సుధీర్ కాకినాడ పార్లమెంట్ స్థానానికి ఎన్నికల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కార్యదర్శిగా తోట సుధీర్ వ్యవహరిస్తారు. ఈ కమిటీలో మల్లాడి రాజేంద్ర, టి.వి. రామారావు, చిక్కాల దొరబాబు, నల్లా శ్రీధర్, దేవు మధు వీరేష్ సభ్యులుగా ఉంటారు.

# మొక్కను భగవత్ స్వరూపంగా భావించాలి

### -విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పుణ్య కాలంలో స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉగాది సభకు పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అధ్యక్షత వహించి ప్రసంగించారు. నేటి ఆధునిక యాంత్రిక యుగంలో ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానాన్ని పెంపొందించుకొనుట ద్వారా శాంతి, సహనం అనే రెండు ఆయుధాలు లభించి యుద్ధాలు రాకుండా నివారించవచ్చునని, పంచ భూతాలు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చు అని డా. ఉమర్ ఆలీషా అన్నారు. ఆధ్యాత్మిక భావన అలవర్చు కొనుట ద్వారా, ఏకత్వ భావన అలవర్చు కొనుట ద్వారా శ్రీ క్రోధి నామ సంవత్సరంలో క్రోధాన్ని నివారించుకుని అనేక సమస్యలు పరిష్కరించు కావాలని పిలుపు నిచ్చారు. తాత్విక ఆలోచనా శక్తి ద్వారా హింసాత్మక వాతావరణం నివారించ వచ్చు అని, ప్రతీ ఒక్కరూ సంవత్సరంలో 12 మొక్కలు నాటి, మన మన ప్రాంతాలను నందన వనాలుగా మార్చుకుని, ప్రకృతి వైపరీత్యాలకు రక్షణ వ్యవస్థగా పరిణామం చెంది, సమస్యలన్నింటికీ పరిష్కారం లభించును అని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్రాస్ విశ్వ విద్యాలయం, తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకర రావు, రాష్ట్ర ప్రభుత్వ పాఠ్య పుస్తకాల సంపాదకులు షేక్ బాపూజీ, పిఠాపురం ప్రభుత్వ పాఠశాల తెలుగు పండిట్ చిందాడ చిన్నోడు, ఆల్ ఇండియా రేడియో రాంభట్ల నృసింహ శర్మ, పంచాంగ శ్రవణం చేసిన అవధాన దురందర యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఉమర్ ఆలీష రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా నిరుపేద మహిళలకు మూడు కుట్టు మిషన్లు, పక్షులకు ఆహారంగా ధాన్యపు కుచ్చులను నిరుపేద మహిళలకు, వాలంటీర్లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ శ్రీ పేరూరి సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యులు ప్రసాద వర్మ, సత్యనారాయణ, మీడియా సహాయ కన్వీనర్ భాస్కర్, తాత్విక బాల వికాస్ విద్యార్థులు కుమారి సన్నిబోయిన ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి పలువురు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరిక

### -ఉగాది పర్వదినం సందర్భంగా కృష్ణుడి పాలెం, కృష్ణవరం గ్రామాల నుండి పలువురు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోకవరం మండలం కృష్ణుని పాలెం, కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామాల నుండి. ఉగాది పర్వదినం పురస్కరించుకొని మంగళవారం చిన్నూరు గ్రామంలో ప్రజాదరణ కలిగిన యువ నాయకులు సోమిశెట్టి సత్తిబాబు , ఈదల వీర్రాజు చౌదరి, కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామం నుండి కలగా రాజ చక్రవర్తి, రామిశెట్టి శ్రీను, నీటిపల్లి శ్రీను, చాగంటి సురేష్, రామిశెట్టి మణికంఠ, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి టిడిపి కండువాతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికిన జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గానికి మొదటి బూత్ అయిన కృష్ణుని పాలెంలో అధిక మెజారిటీతో ఈసారి ఎన్నికలలో స్వాగతం పలకడం కోసం సంసిద్ధంగా ఉందని అన్నారు. కృష్ణవరం గ్రామం నుండి టిడిపి చేరికతో జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి విజయం తథ్యం అని ఇంకా అనేకమంది పార్టీలోకి చారతారని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల కన్వీనర్ మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు జీను మణి బాబు, కృష్ణుని పాలెం ఉపసర్పంచ్ కిషోర్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బో దిరెడ్ల సుబ్బారావు, యూనిట్ ఇన్చార్జ్ మండిగ బాలాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు గోకవరం మండల మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, బూత్ ఇంచార్జ్ అండుబోయిన గోవిందరాజు, నక్కన దుర్గారావు, సేనాపతి సత్తిబాబు, చందక రాఘవ, కరణం సుబ్బారావు, అబ్బిరెడ్డి సన్యాసి,పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉగాది పంచాంగ శ్రవణం

### -సాంప్రదాయ వస్త్రధారణతో అలరించిన ఆర్యవైశ్యులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, బీటెక్ యూత్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు,(కొండబాబు) హాజరై తెలుగు నూతనసంవత్సర వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య పురుషులు, మహిళలు సాంప్రదాయ వస్త్రాలతో వచ్చి అలరించారు. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన వారికి జగ్గంపేట వైనాట్ షోరూమ్ వారు బహుమతులు అందజేశారు. కె. నర్సింహమూర్తి పంతులు పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు ఆవుతులందరికీ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త బైరవ కృష్ణ, బొండా నూకబాబు, పాలకుర్తి సురేష్, కొత్త సుధీర్, మానేపల్లి బంగార్రాజు, కొత్త రాము, బొండా వీర సత్య, మానేపల్లి వీర్రాజు గుప్తా, ఎస్ వెంకన్నబాబు, వెంట్రాప్రగడ గణేష్, కొత్త లక్ష్మీ సాయి, దారా శ్రీలక్ష్మి, మాతంశెట్టి సాయిబాబా, కొత్త మాధురి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కూటమికి విజయం ఖాయం

### -పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి చినరాజప్ప



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు తెదేపా, జనసేన, బీజేపీ పార్టీలు ఒక కూటమిగా కలసి ముందుకెళుతుండగా విజయం ఖాయమని కూటమికి జన ప్రభంజనం కలుగుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నియోజక వర్గ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్ప, జెనసేన నియోజక వర్గ ఇంచార్జి తుమ్మల రామస్వామి (బాబు )లు అన్నారు. సామర్లకోటకు చిన్నవీదికి చెందిన పలువురు ప్రజలు మంగళవారం తెదేపా లో చేరారు. శానిపిని సంధ్యా రాణి 20 మంది అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జనసేన నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీ తుమ్మల రామస్వామి (బాబు) లు మహిళలు, యువతకు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే గాక దేశంలోనూ ప్రధాని నరేంద్రమోడీ అవసరం ఎంతో ఉందన్నారు. దేశం, రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధించాలంటే మంచి నాయకుల పాలన అవసరం అన్నారు. దానికి గానూ కూటమిగా ఏర్పడి ముందుకు సాగితున్నట్టు చెప్పారు. కాగా రానున్న రోజుల్లో తాము ఐక్యంగా నియోజక వర్గ అభివృద్ధికి కృషి చెయ్యనుండగా ప్రజలు తమ విజయానికి పూర్తి సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్లా పార్టీలో చేరికలు ప్రభంజనంగా సాగుతుండగా పెద్దాపురం నియోజక వర్గంలో సైతం చేరికలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, గోలి వెంకట అప్పారావు చౌదరి, కౌన్సిలర్ బలుసు వాసు, వల్లూరి దొర, కొండపల్లి శ్రీను, జనసేన, బిజెపి నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.